నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

బుధవారం 29 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 29, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12


- కేసీఆర్‌కు అఖండ మెజార్టీ ఇయ్యాలె..
- ఏడాదిలో గోదావరి జలాలు
- యావత్ తెలంగాణ కేసీఆర్‌కు లోకల్
- కేసీఆర్ పూర్వీకుల గ్రామం కోనాపూరే
- బీజేపోడిది ఎల్లారెడ్డి, కాంగ్రెసోడిది కొడంగల్
- కామారెడ్డి పట్టణ రోడ్ షోలో మంత్రి కేటీఆర్

-వివరాలు మధ్యపేజీల్లో



# కామారెడ్డి అభివృద్ధికి నాది భరోసా



కామారెడ్డి రోడ్‌షోకు వచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

**కామారెడ్డి** ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకే సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఎంపీ బీబీ పాటిల్‌తో కలిసి మంగళవారం కామారెడ్డిలో రోడ్ షో నిర్వహించారు. కామారెడ్డి అభివృద్ధి బాధ్యత తనదని స్పష్టం చేశారు. ఏడాదిలోగా ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకొస్తానన్నారు. బీజేపీ, కాంగ్రెసోళ్లు కులం, మతం పేరిట రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడి భూములు గుంజుకుంటామని కొంతమంది పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారని.. భూములు తీసుకునే అవసరం మాకేందని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే కేంద్రం నుంచి రూపాయి తెచ్చే దమ్ములేదన్నారు.

– నిజామాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## కాంగ్రెసొస్తే ఖతమే..

- 24 గంటల కరెంట్ ఉండదు..
- నీళ్లుండవు.. పంటలు పండవు
- భూమి విలువ పడిపోవడం ఖాయం
- హస్తాన్ని నమ్మేది లేదంటున్న కర్షక లోకం

-లోపలి పేజీల్లో..





**ఇగో ఇదే మన గుర్తు:** నమూనా బ్యాలెట్‌లో వృద్ధురాలికి కారు గుర్తును చూపిస్తున్న పోచారం

## పేదలకు సొంత ఇల్లు ఉండాలన్నదే నా లక్ష్యం..

- బాన్సువాడ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను..
- నేను మీవాడిని.. నిండు మనస్సుతో ఆశీర్వదించండి
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

వివరాలు 12లో

## ప్రతి గుంటకూ సాగునీరు

- బీఆర్ఎస్ హయాంలోనే రహదారులకు మోక్షం
- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలు
- జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థి షిండే

మధ్య పేజీల్లో



వర్షంలోనూ ప్రచారం చేస్తున్న హన్మంత్ షిండే



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జాజాల సురేందర్

## స్థానికుడిని ఆదరించండి..

- నాన్‌లోకల్‌ను బొంద పెట్టుండ్రి
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- సదాశివనగర్, తాడ్వాయి మండలాల్లో విస్తృతంగా ప్రచారం

-మధ్యపేజీల్లో..